



# బీఆర్ఎస్‌లో చేరికల జోష్

- మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే రావుల
- వివిధ పార్టీల నుంచి యువత భారీగా వలసలు
- సింగిరెడ్డి ఎత్తుగడలతో ఖంగుతింటున్న ప్రతిపక్షాలు
- బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- వనపర్తి ప్రగతి ప్రస్థానంపై ప్రచారం పూర్తి



మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డికి గులాబీ కండువా కప్పుతున్న మంత్రి కేటీఆర్ (ఫైల్)

వనపర్తి, అక్టోబర్ 24 : ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నేతల వలసలు కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలో మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి సీనియర్, జూనియర్ నాయకులు అందరూ మద్దతు పలుకుతూ బీఆర్ఎస్‌లో చేరి తమవంతుగా పార్టీ గెలుపునకు బాటలు వేస్తున్నారు. ఇప్పటికే మంత్రి నిరంజన్‌రెడ్డి నోటిఫికేషన్ రాకముందే వనపర్తి ప్రస్థానంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులపై డ్యాకుమెంటరీ ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గత ప్రభుత్వ హ యాంలో పరిస్థితులు.. నేటి పరిస్థితుల తేడా ను పల్లెపల్లెనా..వాడవాడానా దృశ్య రూపంలో వివరి స్తున్నారు. అదేవిధంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధిపై ప్రగతి ప్రస్థానం పేరుతో పుస్తకాన్ని రూపొందించి వాటిని ప్రజలకు అందిస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో పల్లె నిద్రలు చేసి అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మరింత అభివృద్ధి చేసేందుకు రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీ అందించాలని ప్రజలను కోరుతూ పర్యటిస్తున్నారు.

### బీఆర్ఎస్‌లోకి స్వచ్ఛందంగా చేరికలు..

సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో, వనపర్తిలో జరుగుతున్న సంక్షేమ,అభివృద్ధికి ఆకర్షితులైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పలు కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో సీనియర్ టీడీపీ నాయకుడు రాష్ట్రం, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి తనవంతు తోడుగా ఉండాలన్న ఆలోచనతో మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి ప్రజాక్షేత్రంలో పర్యటించి అభివృద్ధికి మద్దతు తెలపడానికి వచ్చానని ప్రకటించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నా రు. ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోష్ మరింత అందుకున్నది. అ న్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో నినదిస్తున్నారు. పెబ్బేరు పట్టణంలోని బీజేపీ నాయకుడు సహదేవ్ నాయకత్వంలో 200 మందితో మంత్రి సమక్షంలో చేరారు. వనపర్తి పట్టణ కేంద్రంలోని బీజేపీ పార్టీకి దాసరాజు సతీశ్ ఆధ్వర్యంలో 60 మంది మహిళలు, యువకులు మంత్రి సమక్షంలో పార్టీలో కండువాలు కప్పుకున్నారు. అలాగే నియోజవర్గంలో అక్కడక్కడ ఉన్న టీడీపీ క్యాడర్ రావుల రాకతో బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారు.

### కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థుల గందరగోళం

నియోజకవర్గంలో బీజేపీకి క్యాడరే లేదు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటి వరకు సమర్థవంతులైన అభ్యర్థులు కూడా కరువయ్యారు. ఇంకా కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి, మరో ఇద్దరు వ్యక్తులు పార్టీ టికెట్ కోసం పోటీ పడటంతో గ్రూప్ రాజకీయాలు మరింతగా పెరిగి ఎవరికి వారే అన్న చందనంగా పైరవీలలోనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో రెండు పార్టీలు నేటికీ అభ్యర్థుల ప్రకటించే సాహసం చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఈ రెండు పార్టీల్లో నెలకొన్న పరిస్థితులను గమనిస్తున్న మధ్య, కింది స్థాయి క్యాడర్‌లు అయోమయానికి గురవుతున్నారు. దీనితో కాంగ్రెస్, బీజేపీలో పార్టీలో ఉండి దండుగ అన్న ఆలోచనతో ఎవరికి వారు అంతర్గత సమావేశాలు చేసుకొని పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. రానున్న ఈ కొద్ది రోజుల్లో రెండు పార్టీల నుంచి భారీ చేరికలు ఉండవచ్చునని వనపర్తి ప్రజలు, మేధావులు అంచనా వేస్తున్నారు. వనపర్తిని వేగంగా అభివృద్ధి చేస్తున్న నాయకుడికే పట్టం కట్టాలని పలు పార్టీలకు చెందిన యువత,నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు.



జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు (ఫైల్)



మంత్రి సతీమణి వాసంతి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న పట్టణ మహిళలు (ఫైల్)

# ఇంటింటికీసం క్షేమపథ కాలు



కంభళాపూర్ తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శ్రీరంగాపురం, అక్టోబర్ 24: మండలంలోని కంభళాపురం తండాలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఈ సందర్భంగా రైతుబంధు సమితి అధ్యక్షుడు గౌడ్ నాయక్ మాట్లాడుతూ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసేలా ప్రచారం నిర్వహించామన్నారు. నియోజకవర్గంలో గత తొమ్మిదేండ్లలో వంద సంవత్సరాల అభివృద్ధి జరిగిందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డి గెలిస్తేనే నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగుతుందన్నారు. మండలంలో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఇచ్చి నిరంజన్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### గడగడపకూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు

పెద్దమందడి, అక్టోబర్ 24: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలంలోని అమ్మపల్లి గ్రామంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు విట్ట శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, వనపర్తి నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి గత ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీని ఇచ్చి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

పదేండ్లలో వందేళ్ల ప్రగతిని సాధించిన చూపిన ఘనత సీఎం కేసీఆర్‌దని, అదేవిధంగా మంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరచడంతోపాటు సాగునీరు తీసుకువచ్చి సస్యశ్యామలం చేశారని గుర్తుచేశారు. అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బందన్న, నాయకులు రామేశ్వర్ రెడ్డి, బచ్చన్న, అర్జునయ్య, చందు, దేశ్ వెంకటయ్య, భానుశెట్టి తదితరులు ఉన్నారు.



అమ్మపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED
★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మి ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899
NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE
★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

LAND FOR SALE
★ C.C. కుంట మండలం, లాల్‌కోట మరియు నెల్లికొండి మధ్యలో నెల్లికొండి శివార్, 100 ft BT Road (Bus Road) కు ఆనుకొని వున్న భూమి 2 ఎకరముల 18 గుంటల అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. బెటర్ ప్రాపర్టీ ఫర్ ఇన్వెస్ట్మెంట్. లోకేషన్ పంపబడును. ఓనర్ సెల్ : 9440075532.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794